సాక్షి ఏలూరు


శుక్రవారం । 3 । మే । 2024



భర్త అరెస్ట్

జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం బాజ్జీనగర్‌లో భార్యను హత్య చేసిన భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు.

8లో ▸



వైఎస్సార్‌సీపీలోకి చేరికలు

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్‌సీపీలోకి చేరికలు జోరందుకున్నాయి. ఇతర పార్టీల నేతలు వచ్చి చేరుతున్నారు.

8లో ▸



నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు భీమడోలు మండలం ఆంజనేయనగరానికి చెందిన రావూరి సూర్యవతి కుటుంబసభ్యులు రూ.లక్ష విరాళంగా అందజేశారు.

న్యూస్‌రీల్

నేడు నరసాపురంలో సీఎం జగన్ సభ

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



మాట్లాడుతున్న చీఫ్ విప్ ముదునూరి

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం నరసాపురం పట్టణంలో నిర్వహిస్తున్న ఎన్నికల బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వెల్లడించారు. ఉదయం 9.30 గంటలకు సీఎం జగన్ హెలీకాప్టర్‌పై పట్టణంలోని టేలర్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారన్నారు. అక్కడి నుంచి నేరుగా కారులో స్టీమర్ రోడ్డు కనకదుర్గ గుడి ఆర్చి వద్ద ఏర్పాటుచేసిన సభావేదిక వద్దకు చేరుకుంటారని చెప్పారు. ఉదయం 11 గంటలకు బహిరంగ సభ అనంతరం సీఎం జగన్ తిరుగు ప్రయాణమవుతారన్నారు. రాష్ట్ర ప్రజల గుండెల్లో సీఎం జగన్ ఉన్నారని, వైఎస్సార్‌సీపీ అఖండ మెజార్టీతో మళ్లీ అధికారం కైవసం చేసుకుంటుందని ముదునూరి ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ మేనిఫెస్టోను ప్రజలు నమ్మడం లేదన్నారు. మాట ఇస్తే కచ్చితంగా అమలు చేసి చూపించే సీఎం జగన్ వెంటే ప్రజానీకం ఉందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు దొంగ మురళి, యూత్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు చదలవాడ మెర్లిన్ ఉన్నారు.

రైతుల ఖాతాలకు రూ.162 కోట్ల జమ



బి.లావణ్యవేణి, జేసీ

ఏలూరు(మెట్రో): జిల్లాలో ఇప్పటివరకు 11,835 మంది రైతుల నుంచి రూ.305.78 కోట్ల విలువైన 1,57,841 టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. గురువారం ఆమె వివరాలు వెల్లడించారు. సేకరించిన ధాన్యానికి సంబంధించి రూ.162.90 కోట్లను రైతుల ఖాతాలకు జమచేశామన్నారు. అలాగే 102 రైతు భరోసా కేంద్రాల పరిధిలోని 22,561 మంది రైతులకు చెందిన 1,75,184 టన్నుల ధాన్యాన్ని నమోదు చేసుకున్నామన్నారు. 47 లక్షల గోనె సంచులను సమకూర్చామని చెప్పారు. కనీస మద్దతు ధర కామన్ రకం క్వింటాల్‌కు రూ.2,183, గ్రేడ్ ఏ రకానికి రూ.2,203 అందిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలులో సమస్యలుంటే జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ 08812–230448, 7702003584, 7569562076, 7569597910 నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

పద్మశాలీ సంఘం కార్యదర్శిగా గిడుతూరి



గిడుతూరికి నియామకపత్రం అందిస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పద్మశాలీ సంఘం జిల్లా కార్యదర్శిగా ఏలూరుకు చెందిన గిడుతూరి వెంకట సత్యనారాయణను నియమిస్తూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వానపల్లి నాగరాజు గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల పరిధిలో పద్మశాలీ కులస్తుల అభివృద్ధి, సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు.

'నన్నయ'లో పీజీ కొత్త కోర్సు ప్రారంభం

రాజానగరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఎంఎస్సీ జియో ఇన్ఫర్మేటిక్స్ కోర్సును నూతనంగా ప్రారంభిస్తున్నారు. కంప్యూటర్ సైన్స్, జియాలజీ, జియోగ్రఫీ, లైఫ్ సైన్సెస్, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, అగ్రికల్చర్ సైన్సెస్, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్‌లలో ఏమైనా రెండు సబ్జెక్టులతో కోర్సు పూర్తి చేసిన సైన్స్ గ్రాడ్యుయేట్లు అర్హులు. ఏపీ పీజీ సెట్ ద్వారా మాత్రమే ఈ కోర్సులో చేరేందుకు అవకాశం ఉంటుంది. ఆసక్తి, అర్హత ఉన్నవారు ఈనెల 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్సులో చేరిన విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫెలోషిప్‌లు లభిస్తాయి. జియో ఇన్ఫర్మేటిక్స్ చేసిన విద్యార్థులకు పరిశోధనల్లో, ఉద్యోగ, ఉపాధిలోను అవకాశాలు మెండుగా ఉంటాయి. ఏపీ పీజీ సెట్ రాసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వర్సిటీ ఉప కులపతి ఆచార్య కె.పద్మరాజు కోరారు.

పండుటాకులపై బాబు పగ

కక్షతో ఏడిపింఛెన్

- టీడీపీ కుట్రలతో పెన్షన్ కష్టాలు
- మండుటెండలో పింఛన్‌దారుల అవస్థలు
- బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు
- చంద్రబాబు కుతంత్రాలపై మండిపాటు
- రెండో నెలా తప్పని తిప్పలు



ఏలూరు(మెట్రో): రాజకీయ వంతంతో పండుటాకులపై పచ్చ నేతలు పగ తీర్చుకుంటున్నారు. ప్రతి నెలా ప్రశాంతంగా జరిగే సామాజిక పింఛన్ల పంపిణీని అడ్డుకుని మండుటెండల్లో పేదలను అవస్థలు పాలుచేస్తున్నారు. ప్రతినెలా ఒకటో తారీఖున వేకువజామున వలంటీర్ల ద్వారా అందించే పింఛన్‌ను అడ్డుకున్నారు. సజావుగా సాగే పెన్షన్‌ల ప్రక్రియకు గండికొట్టారు. పచ్చనేతల చర్యలకు పండుటాకులు, దివ్యాంగులు, వితంతువులు మండుటెండలో విలవిలలాడుతున్నారు.

బ్యాంకుల వద్ద బారులు

గతంలో పింఛన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం జగన్ సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ఒకటో తారీఖున గడప చెంతకే అందించేలా ఏర్పాట్లు చేశారు. వలంటీర్లు వేకువజామునే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ డబ్బులు అందించేవారు. ఇలా పెన్షన్‌దారులకు జగన్ సర్కారు అన్నివిధాలా అండగా నిలిచింది. ఇది జీర్ణించుకోలేని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ వలంటీర్ల ద్వారా ఇళ్ల వద్దే పెన్షన్ల అందించడాన్ని అడ్డుకునేందుకు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీ నిలిచిపోయింది. గతనెలలో పెన్షన్ లబ్ధిదారులకు సచివాలయాల వద్ద అధికారులు పింఛన్లు పంపిణీ చేశారు. అయితే ఈనెల సచివాలయాలకు కాకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేసేలా ఆదేశాలొచ్చాయి. అధికారులు అకౌంట్లు ఉన్న లబ్ధిదారుల ఖాతాలకు పెన్షన్ నగదు జమచేశారు. దీంతో వృద్ధులకు కొత్త కష్టాలు వచ్చి పడ్డాయి. మండుటెండల్లో బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఇళ్ల నుంచి బ్యాంకులకు ఆటోలు, సహాయకుల సాయంతో వెళ్లాల్సి వస్తోంది. జిల్లా వ్యాప్తంగా గురువారం ఇదే పరిస్థితి కనిపించింది. నడవలేని స్థితిలో ఉన్నవారి ఇళ్లకు వెళ్లి అధికారులు పింఛన్ సొమ్ములు అందించారు.



ఏలూరులోని ఆర్ఆర్‌పేట ఎస్‌బీఐ బ్యాంకు బ్రాంచీలో రద్దీ

జిల్లాలో 2.69 లక్షల మంది..

జిల్లాలోని 31 మండలాల్లో 2,69,888 పింఛన్లకుగాను ఈనెల 2,54,029 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో (94.12 శాతం) పెన్షన్ సొమ్ములు జమచేశారు. అలాగే 64,338 మందికి ఇళ్ల వద్ద అందించేందుకు ఏర్పాట్లు చేయగా 56,081 మందికి (87.17 శాతం) పంపిణీ పూర్తయ్యింది.



సహాయకురాలితో బ్యాంకు వద్ద వృద్ధురాలు



జంగారెడ్డిగూడెం యూనియన్ బ్యాంకు వద్ద పింఛన్‌దారుల అవస్థలు



ముదినేపల్లి ఎస్‌బీఐలో వేచి ఉన్న వృద్ధులు

గత పాలన గుర్తొచ్చింది



గత తెలుగుదేశం పార్టీ పాలనలో పింఛన్ తీసుకోవాలంటే ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేది. జగన్ పాలనలో వలంటీర్లు ఒకటో తారీఖున ఇంటికే వచ్చి పింఛన్ అందించారు. టీడీపీ నాయకుల దుర్మార్గమైన చర్యతో ఇప్పుడు పింఛను తీసుకోవడానికి బ్యాంకుల వద్ద ఎండలో పడిగాపులు పడాల్సి వస్తోంది. గత టీడీపీ పాలన గుర్తొచ్చింది.

– మేకల బాబురావు, కామవరపుకోట

వలంటీర్లతో పింఛన్ ఇప్పించాలి



రెండు రోజుల నుంచి తీవ్రమైన ఎండలో కూడా పింఛన్ కోసం అధికారులు చుట్టూ, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నా. అయినా నాకు పింఛన్ ఇవ్వలేదు. జగన్ పాలనలో వలంటీర్లు ఇంటికే వచ్చి పింఛన్ ఇచ్చేవారు. టీడీపీ వాళ్ల నీచమైన చర్యతో పింఛన్ తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నా. ఇంటి వద్దకే వచ్చి వలంటీర్లతో పింఛన్ ఇప్పించాలి.

– ముత్తంశెట్టి దుర్గమ్మ, కామవరపుకోట

టీడీపీ నాయకుల నీచమైన చర్య



నేను చాలా కాలం నుంచి తీవ్రమైన కాళ్ల నొప్పులు, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నా. ప్రతినెలా వలంటీర్లు ఇంటికి తీసుకొచ్చి పింఛన్ ఇచ్చేవారు. అయితే టీడీపీ నాయకుల నీచమైన చర్యతో పింఛన్ కోసం రెండు రోజుల నుంచి తీవ్రమైన ఎండలో బ్యాంకుల చుట్టూ తిరుగుతూ చాలా ఇబ్బంది పడుతున్నా. ఇంటికే పింఛన్ అందించాలి.

– వెలుగు సుబ్బారావు, కామవరపుకోట

జనసేనానీ సామాజిక న్యాయం ఇదేనా?

- పదేళ్లు కష్టపడిన బీవీ రావును కాదని కామినేనికి మద్దతు
- కనీసం సీటు మార్పు విషయం చెప్పకుండా అవమానం
- చంద్రబాబు చేతిలో పవన్‌కల్యాణ్ కీలుబొమ్మ
- నేడు కైకలూరు ప్రచార సభకు పవన్



సాక్షి ప్రతినిధి, ఏలూరు: జనాల్లో కష్టపడి తిరిగిన వారికే జనసేన సీట్లు కేటాయిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పదేపదే చెప్పిన మాట ఇది. తీరా ఎన్నికల సీట్ల కేటాయింపులో పొత్తుల పేరు చెప్పి నమ్ముకున్న నాయకులను నట్టేటా ముంచిన వైనంపై జనసేన కార్యకర్తలు, నాయకులు భగ్గుమన్నారు. అటువంటి నియోజకవర్గాల్లో కైకలూరు ఒకటి. ఇక్కడ బీజేపీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్‌కు ప్రచారం చేయడానికి శుక్రవారం ఉదయం 10 గంటలకు పవన్ కల్యాణ్ తాలూకా సెంటర్‌కు రానున్నారు. నియోజకవర్గంలో జనసేన ఆవిర్భావం నుంచి బీసీ వర్గానికి చెందిన బుసనబోయిన వెంకటేశ్వరరావు (బీవీ రావు) కష్టపడి పనిచేశారు. 2019 ఎన్నికల్లో జనసేన తరపున పోటీ చేసిన 10,738 ఓట్లు తెచ్చుకున్నారు. అప్పటినుంచి జనసేన ఇన్‌చార్జిగా సేవలు అందించారు. జనసేన సీటు తనకు దక్కుతోందని ఆశపడ్డారు. తీరా కూటమి పేరుతో చంద్రబాబు మాటలు విని పవన్ కల్యాణ్ బీవీ రావుకు కనీసం బీజేపీకి సీటు కేటాయిస్తున్నామని కూడా చెప్పలేదు. దీంతో బీవీ రావు తీవ్ర మనస్తాపం చెందారు. అగ్రవర్ణ నాయకులకే అగ్రతాంబూలం ఇస్తున్న పవన్ కల్యాణ్ తీరు నచ్చక బీవీ రావు వైఎస్సార్‌సీపీలో చేరారు.

బీసీలంటే చిన్నచూపు : ఉమ్మడి కృష్ణాలో విజయవాడ నుంచి పోతుల మహేష్ గతంలో జనసేన నుంచి పోటీ చేసి 18 వేల ఓట్లు తెచ్చుకున్నారు. కైకలూరులో బీవీ రావు 10,738 ఓట్లు సాధించారు. పొత్తుల్లో భాగంగా ఈ రెండు సీట్లనూ ఈసారి బీజేపీకి కేటాయించారు. కైకలూరులో కామినేని శ్రీనివాస్, విజయవాడ పశ్చిమలో సుజనా చౌదరి సీట్లు దక్కించుకున్నారు. పవన్ కల్యాణ్ అగ్రవర్ణాలకే ప్రాధాన్యమిస్తారని బీసీలంటే చిన్నచూపు అని బీసీ వర్గాలు ఇప్పటికే ఆయన తీరును ఎండగడుతున్నాయి. వాస్తవంగా జనసేన 21 సీట్లలో ఆ పార్టీలో ఉన్న పాతవారికి కేవలం 8 సీట్లు మాత్రమే దక్కాయని ఆ పార్టీ నాయకులే గగ్గోలు పెడుతున్నారు.

కామినేనికి జై కొట్టాలా..

ఐదేళ్లుగా కై కలూరు నియోజకవర్గంలో కానరాని కామినేని ఎన్నికల సమయంలో ప్రత్యక్షమయ్యారు. కేవలం పొత్తులు కుదిరినప్పుడు మాత్రమే కామినేని తెరపైకి రావడం రివాజుగా మారింది. కోవిడ్ సమయంలోనూ ప్రజలను ఏ మాత్రం పట్టించుకోకుండా హైదరాబాద్‌కే పరిమితమయ్యారు. అటువంటి వ్యక్తికి ఓట్లు వేసి గెలిపించాలని వస్తున్న పవన్‌కల్యాణ్ ఆకర్షణకు లొంగే ప్రసక్తి లేదని నియోజకవర్గ యువత అంటోంది.

నేటి నుంచి హోమ్ ఓటింగ్

- జిల్లాలో 906 మందికి అవకాశం
- 4, 5 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్
- కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



ఏలూరు(మెట్రో): జిల్లాలో శుక్రవారం నుంచి 5వ తేదీ వరకు హోమ్ ఓటింగ్ నిర్వహిస్తామని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు హోమ్ ఓటింగ్ విధానాన్ని కొత్తగా ప్రవేశపెట్టారన్నారు. జిల్లాలో 906 మంది హోమ్ ఓటింగ్‌కు అర్హులని, ఎన్నికల సిబ్బంది ఆయా రోజుల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వారి ఇళ్లకు వెళ్లి హోమ్ ఓటింగ్‌కు చర్యలు తీసుకుంటారన్నారు. హోమ్ ఓటింగ్ విధానంలో సెక్టోరల్ ఆఫీస్, మైక్రో అబ్జర్వర్, పోలింగ్ బూత్ అధికారి, ఆర్మ్‌డ్ సిబ్బంది, వీడియోగ్రాఫర్ ఉంటారన్నారు. ఓటింగ్ ప్లాట్‌ఫాం ఏర్పాటుచేసి ఓటింగ్ విధానం పూర్తి సీక్రెట్‌గా జరిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఉంగుటూరులో 223 మంది, దెందులూరులో 95 మంది, ఏలూరులో 114 మంది, పోలవరంలో 92 మంది, చింతలపూడిలో 120 మంది, నూజివీడులో 109 మంది, కై కలూరులో 153 మంది హోం ఓటింగ్‌ను వినియోగించుకోనున్నారని కలెక్టర్ తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ కోసం..

జిల్లాలో ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది, పోలీసులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును ఈనెల 4, 5 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వినియోగించుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి ఆయా నియోజకవర్గాల వారీగా ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు.

ఫెసిలిటేషన్ కేంద్రాలు

- **ఉంగుటూరు నియోజకవర్గం:** ఉంగుటూరు మండలం నారాయణపురం జెడ్పీ హైస్కూల్.
- **దెందులూరు నియోజకవర్గం:** పెదపాడు మండలం వట్లూరులోని సీఆర్ రెడ్డి మహిళా కళాశాల.
- **ఏలూరు నియోజకవర్గం:** ఏలూరు కోట దిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల.
- **పోలవరం నియోజకవర్గం:** కోటరామచంద్రాపురంలోని ఐటీడీఏ కార్యాలయం.
- **చింతలపూడి నియోజకవర్గం:** చింతలపూడిలోని గురుభట్లగూడెం రోడ్డులోని జెడ్పీ బాలికల హైస్కూల్.
- **నూజివీడు నియోజకవర్గం:** నూజివీడులోని ట్రిపుల్‌ఐటీలోని ఏబీ–1 బ్లాక్.
- **కైకలూరు నియోజకవర్గం:** కైకలూరులోని పాత తహసీల్దార్ కార్యాలయం.

ఎన్నికల కౌంటింగ్‌కు పక్కా ఏర్పాట్లు

సాధారణ ఎన్నికల పరిశీలకులు

ఏలూరు(మెట్రో): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా గురువారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్, ఎస్‌ఏ రామన్ స్థానిక సీఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలోని ఒక పార్లమెంట్ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాల బ్లాక్‌లను పరిశీలించారు. కౌంటింగ్ ఏర్పాట్ల నిర్వహణను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వారికి వివరించారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాలును వారు పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల పక్కనే ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండేలా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్‌కు సూచించారు. లెక్కింపు టేబుళ్లు, పోలింగ్ ఏజెంట్లు వచ్చే మార్గం, చుట్టుపక్కల శాంతి భద్రత పరిరక్షణ చర్యలు, బస్సు రూట్లు, వాహన పార్కింగ్, పోలింగ్ సామగ్రిని తీసుకునే స్టాల్స్, బ్యాలెట్ బాక్సులు, ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌లు, మైక్రో అబ్జర్వర్లు వేచి ఉండు గదులు, భోజన స్టాల్స్, కౌంటింగ్ హాలులో సీసీ కెమెరాల ఏర్పాట్లను తదితరాలను వారు పరిశీలించి ఎన్నికల పరిశీలకులు సంతృప్తి వ్యక్తం చేశారు. డీఆర్ఓ డి.పుష్పమణి, డీఎస్పీ శ్రీనివాస్, జిల్లాలోని నియోజకవర్గ ఆర్వోలు, ఏఆర్వోలు, ఏడీ సర్వే పి.లక్ష్మణరావు, కలెక్టరేట్ ఏఓ కాశీ విశ్వేశ్వరరావు, పోలీస్ అధికారులు ఉన్నారు.



కలెక్టర్, ఎస్పీలతో కలిసి ఎన్నికల కేంద్రాన్ని పరిశీలిస్తున్న సాధారణ పరిశీలకులు

మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్

ఏలూరు(మెట్రో): జిల్లాలో సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లకు మైక్రో అబ్జర్వర్ల నియామకానికి సంబంధించి ర్యాండమైజేషన్ ప్రక్రియను గురువారం జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు కృష్ణకాంత్ పాఠక్, ఎస్‌ఏ రామన్‌ల సమక్షంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.పుష్పమణి కలెక్టరేట్‌లోని ఎన్ఐసీలో నిర్వహించారు. జిల్లాలో 415 పోలింగ్ స్టేషన్లను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు 495 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. వీరికి ర్యాండమైజేషన్ విధానంలో పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ నీలాద్రి, ఎన్ఐసీ అధికారి శర్మ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రచార పర్వం


పెదవేగి : అమ్మపాలెం ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి


పోలవరం రూరల్ : గూటాలలో మహిళా ప్రజాప్రతినిధులతో కలిసి ప్రచారం చేస్తున్న పోలవరం ఎమ్మెల్యే అభ్యరిని తెల్లం రాజ్యలక్ష్మి


చింతలపూడి : చింతలపూడిలోని ముస్లిం వీధిలో ప్రచారం చేస్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే అభ్యర్థి కె.విజయరాజు

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శిగా ముప్పిడి శ్రీనివాస్



ఏలూరు టౌన్ : వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాస్‌ను వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ బలోపేతానికి, క్షేత్ర స్థాయిలో పార్టీ అభ్యర్థుల విజయానికి ఆయన విశేష కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ జిల్లా కార్యదర్శిగా నియమించారు.

తనిఖీల్లో నగదు స్వాధీనం


నగదును స్వాధీనం చేసుకున్న ఎన్నికల అధికారులు

కామవరపుకోట: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కామవరపుకోట ఎన్నికల చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా గురువారం ఒక వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లేని రూ.1 లక్ష 72 వేల స్వాధీనం చేసుకున్నట్లు చెక్‌పోస్టు ఎన్నికల అధికారి మహమ్మద్ మోహిద్దీన్ తెలిపారు. జంగారెడ్డిగూడెంకు చెందిన కారులో వెళుతున్న వ్యక్తి వద్ద నుంచి ఈ నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నగదును ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది ద్వారా ఏలూరు ట్రెజరీలో జమ చేస్తామన్నారు. సంబంధిత ఆధారాలను చూపించినట్లయితే నగదు తిరిగిచ్చివేస్తారన్నారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది కె.రమేష్, కె.రామకృష్ణ, సూర్యారావు, షేక్ నాగూర్, ఎం.నాగార్జున పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ శ్రేణులపై చింతమనేని వర్గీయుల దాడి

- బైక్‌లపై అబ్బయ్యచౌదరి చిత్రాలు ఉండటం చూసి రెచ్చిపోయిన వైనం
- అర్ధరాత్రి రోడ్డుపై ధర్నా డ్రామా

పెదవేగి: వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుచరులు మరోసారి దాడులకు తెగబడ్డారు. వివరాల్లోకి వెళితే.. దెందులూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి గురువారం కొప్పాకలో ఎన్నికల ప్రచారం నిర్వహించగా, ఈ ప్రచారంలో విజయరాయికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు మట్టా శంకర్, మరి కొందరు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం వీరు విజయరాయికి తిరిగొస్తుండగా, అప్పటికే గ్రామంలో ప్రచారం చేస్తున్న చింతమనేని ప్రభాకర్ వీరిని ఉద్దేశించి మాట్లాడుతూ మీరేంట్రా జెండాలు కట్టుకుని తిరుగుతున్నారంటూ బూతులు తిడుతూ అతని అనుచరులు కొడాలి శంకర్ తదితరులను రెచ్చగొట్టి దాడి చేయించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల బైక్‌లపై ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి చిత్రాలు ఉండటాన్ని చూసి అసహనం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు విచక్షణా రహితంగా దాడి చేయడంతో ఆరుగురు వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే తమ అనుచరులపైనే దాడి చేశారంటూ ఆరోపిస్తూ చింతమనేని తన వర్గీయులతో కలిసి విజయరాయిలో ధర్నా డ్రామాకు తెరతీశారు. సమాచారం అందుకున్న పోలీసులు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఈ ఘటన అనంతరం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి టీడీపీ వర్గీయులు వెళ్లగా, ఏలూరు టూటౌన్ ఎస్సై సాధిక్ ఎన్నికల సమయంలో ఇంత మంది ఆస్పత్రిలో ఉండకూడదని కొంతమందిని ఆసుపత్రి నుంచి పంపే ప్రయత్నం చేయగా, ఎస్సైపై కేకలు వేస్తూ చింతమనేని వర్గీయులు హడావిడి చేశారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు

ఆగిరిపల్లి : ఆగిరిపల్లిలో టీడీపీకి చెందిన 100 కుటుంబాలు వారు యాదవులు, సగరులు, ముస్లింలు, దళితులు గురువారం నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎంపీటీసీ సాదం గోపి, మాజీ ఎంపీటీసీ నక్కనబోయిన పండు ఆధ్వర్యంలో స్థానిక యాదవ సంఘానికి చెందిన టీడీపీ నాయకులు చిమట తిరుపతి వెంకయ్య, యాదల ఏసు బాబు, మల్లాది నాగభూషణం, ఉలాస వెంకటరావు, కటారి జోజి, షేక్ సైదా, షేక్ సుభాని, తాళ్లూరి రంగారావు, కలపాల సురేష్, తదితరల 100 కుటుంబాల వారికి ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పిన్నిబోయిన వీరబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు సుజనా కుమారి పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే ప్రతాప్ అప్పారావు తనయుడు చంటినాయన సమక్షంలో కొత్తపేట రజక సంఘం నాయకులు గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

డీఎన్నార్ సమక్షంలో..

కలిదిండి : మండలంలోని గుర్వాయిపాలెం, భాస్కరావుపేట గ్రామాల నాయకుల ఆధ్వర్యంలో 200 మంది తెలుగుదేశం, జనసేన పార్టీలను వీడి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సమక్షంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే డీఎన్నార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, గ్రామా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్


కొండపల్లి శ్రీనివాస్‌ను వైఎస్సార్ సీపీ కండువా కప్పుతున్న ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్


అమ్మపాలెం టీడీపీ వార్డు సభ్యుడు వీరంకి మురళీకి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కొఠారు


చంటినాయన సమక్షంలో పార్టీలో చేరిన నూజివీడు కొత్తపేట టీడీపీ నాయకులు


వైఎస్సార్ సీపీలో చేరిన గోదా కొండను ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే కొఠారు

అమ్మపాలెం టీడీపీ వార్డు సభ్యుడి చేరిక

పెదవేగి: అమ్మపాలెంలో దెందులూరు ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి సమక్షంలో అమ్మపాలెం టీడీపీ 7వ వార్డ్ మెంబర్ వీరంకి మురళీ, టీడీపీ నాయకులు గోదా కొండ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని అబ్బయ్యచౌదరి సాదరంగా ఆహ్వానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పోటీ నుంచి తప్పుకుని ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కు మద్దతు

ఏలూరు టౌన్ : ఏలూరు పార్లమెంట్ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధపడిన కొండపల్లి శ్రీనివాస్ వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌కు తన మద్దతు తెలిపారు. టీ.నరసాపురం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయాలని నిర్ణయించుకోగా, సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైఎస్సార్ సీపీలో చేరారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

అవగాహన లేని హామీలు నిర్వాసితులకు ఇవ్వొద్దు

కుక్కునూరు: తమ సర్వస్వాన్ని పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేస్తున్న నిర్వాసితులకు చెల్లించాల్సిన పరిహారాన్ని బిచ్చమెత్తి (క్రౌడ్ ఫండింగ్) సేకరిస్తామని పవన్ కల్యాణ్ చెప్పడం సిగ్గుచేటు అని సీపీఎం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు అన్నారు. గురువారం జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ సీపీఎం కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. విభజన చట్టం ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్టు కనుక దాని నిర్మాణ బాధ్యత సంపూర్ణంగా కేంద్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ నిర్వాసితుల పునరావాసం, పరిహారం నిమిత్తం రాష్ట్ర ప్రజలపై సెస్సు విధిస్తామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రతిపాదించడం గర్హనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి చట్ట ప్రకారం ఈ రాష్ట్రానికి రావాల్సిన హక్కులను సాధించుకోవాల్సింది పోయి వారికి సాష్టాంగపడడం దారుణమని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్, టీడీపీ ఎంపీ అభ్యర్థి మహేష్ కుమార్ యాదవ్ ఇద్దరూ కలిపి రూ.రెండు కోట్లు పోలవరం నిర్వాసితులకు సాయంగా ప్రకటించారని, అయితే నిర్వాసితులకు కావాల్సింది ఆర్థిక సాయం కాదని, కేంద్ర ప్రభుత్వం నుంచి పోలవరానికి రావాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి పోలవరం నిర్వాసితులకు ఇప్పించాలన్నారు. నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలే తప్ప ఇలా చందాలు వేసుకుని ఇవ్వటం సరికాదన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం, ఇచ్చిన హామీల అమలుకోసం రాష్ట్రంలోని అన్ని పార్టీలు కృషి చేయడం కనీస బాధ్యత అని హితవు పలికారు.


చింతలపూడిలో ఎంపీ కోటగిరి, అసెంబ్లీ అభ్యర్థి విజయరాజు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన నేతలు

ఎంపీ కోటగిరి, ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు సమక్షంలో..

చింతలపూడి: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే సత్తా సీఎం వైఎస్ జగన్‌కు మాత్రమే ఉందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్‌బాబు అన్నారు. చింతలపూడి నగర పంచాయితీ పరిధిలోని గాజులవీధి, గణేష్ కాలనీలకు చెందిన సుమారు 100 కుటుంబాలు వైఎస్సార్ సీపీ నాయకుడు డోకల రాము ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు, అసెంబ్లీ అభ్యర్థి కె విజయరాజు, ఏఎంసీ ఛైర్ పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు సోదరి పొన్నాల అనిత వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏఎంసీ ఛైర్ పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు సోదరి పొన్నాల అనిత, మండల సచివాలయాల కన్వీనర్ ఎం రాంబాబు, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు గంధం రామ్మోహన్‌రావు, గోపిరెడ్డి, గొట్టాపు బాబు, ఎం.దుర్గారావు, కె దినేష్‌రెడ్డి, ఎస్.భరత్‌రెడ్డి, మిరియాల దిలీప్, వెంపా కృష్ణ, రామరాజు నాయక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యపరాజుగూడెంలో టీడీపీ నేతల చేరిక

లింగపాలెం: అయ్యపరాజుగూడెం గ్రామంలో టీడీపీకి చెందిన 15 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీ నాయకులు అన్నపనేని శాంతారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బీవీఎస్ రెడ్డి సమక్షంలో గురువారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిలో రాచప్రోలు ప్రకాశం, చట్టుమాల డేవిడ్, చాట్ల సుబ్బరాజు, మల్లవల్లి రమేష్, శ్రీకాకొల్లు పండు, రాచప్రోలు బాబూరావు, బత్తుల పాల్, చలపాటి థామస్, చట్టుమాల పాల్, చట్టుమాల చౌల్, నక్కా కుమార్, జంపిన ఆదాము ఉన్నారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ మందలపు సాయిబాబు, రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, మండల ముఖ్య నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, వైసీపీ నాయకులు చీదరాల ప్రసాద్, బొర్రా ధర్మేంద్ర పాల్గొన్నారు.


అయ్యపరాజుగూడెంలో వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న భీమేశ్వరరెడ్డి

హత్యాయత్నం కేసులో మామ అరెస్ట్

జంగారెడ్డిగూడెం: యువకుడిపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో యువకుడి మామను అరెస్టు చేసినట్లు సీఐ పి.రాజేష్ గురువారం చెప్పారు. పట్టణానికి చెందిన వసంతాటి కార్తీక్, బుట్టాయగూడెంకు చెందిన నందిపాము రాంబాబు కుమార్తె సాయి ప్రేమించుకున్నారు. కొద్ది రోజుల క్రితం వీరిద్దరూ పెళ్లి చేసుకుని తల్లిదండ్రులతో కలిసి పట్టణంలో నివాసం ఉంటున్నారు. అయితే తన కూతురిని ప్రేమించి పెళ్లి చేసుకున్న కార్తీక్‌పై రాంబాబు కక్ష పెట్టుకున్నాడు. దీంతో కార్తీక్‌ను చంపేందుకు నిర్ణయించుకుని కొద్దిరోజులు రెక్కీ కూడా నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి కార్తీక్ టిఫిన్ కోసం ఇంటి నుంచి బయటకు రాగా, అప్పటికే మాటు వేసి ఉన్న రాంబాబు అతని కుమారుడు 17 ఏళ్ల మైనర్ సహాయంతో కార్తీక్ మెడపై నరికారు. కార్తీక్ కేకలు వేయడంతో రాంబాబు, అతని కొడుకు పారిపోయారు. తీవ్రంగా గాయపడ్డ కార్తీక్‌ను స్థానిక ఏరియా ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. కాగా ఈ కేసులో ప్రధాన నిందితుడైన రాంబాబును అరెస్టు చేసినట్లు సీఐ చెప్పారు. మరో నిందితుడైన రాంబాబు కుమారుడి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

జంగారెడ్డిగూడెం: శ్రీనివాసపురం బాబ్జి నగర్‌లో భార్యను హత్య చేసిన భర్తను అరెస్టు చేసినట్లు జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్ చెప్పారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం బొబ్బర ఝాన్సీ అనే ఆమెను ఆమె భర్త వంశీ బుధవారం హత్య చేసినట్లు తెలిపారు. దీంతో కేసును చేధించేందుకు డీఎస్పీ రవిచంద్ర ఆదేశాలతో సీఐ రాజేష్ ఆధ్వర్యంలో ఎస్సై జ్యోతిబాస్, సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి నిందితుడు వంశీని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం వంశీ వ్యసనాలకు బానిసై అప్పులపాలయ్యాడని, అలాగే ఇంటి నిర్మాణానికి అప్పులు చేసినట్లు తెలిపారు. దీంతో ఇల్లును అమ్మి వేసి అప్పులు తీర్చేద్దామని భార్య ఝాన్సీతో చాలాసార్లు చెప్పినప్పటికీ ఆమె ఒప్పుకోలేదన్నారు. దీంతో ఇద్దరి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం కూడా ఇద్దరూ ఘర్షణ పడగా ఉద్రేకంతో ఉన్న వంశీ భార్య ఝాన్సీని కత్తితో మెడపై నరకగా ఆమె మృతిచెందిందన్నారు. హత్యకు ఉపయోగించిన కత్తిని గ్రామంలో రోడ్డుపక్కనే ఉన్న తుప్పలో విసిరేసి వంశీ పరారయ్యాడన్నారు. స్థానిక బైపాస్ రోడ్డులో నిందితుడిని ఎస్సై జ్యోతిబాస్ అదుపులోకి తీసుకుని హత్యకు వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వంశీని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
31-31-21, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

O.A. No.182/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule(2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules 1993.

BETWEEN:
Indian Overseas Bank Rep by its Senior Manager, Eluru Branch, Powerpet, Opp Bus Stand, Eluru - 534002 ... APPLICANT BANK
AND:
Bolla Srinivasa Rao and others ...DEFENDANT
To
Defendant No.3:
Vytla Nagamani, W/o Satyanarayana, D.No. 3-866, Vinjaram Village, Kaikaluru Mandal, West Godavari District.

SUMMONS TO DEFENDANT BY WAY OF PAPER PUBLICATION

Whereas, OA 182/2024 was listed before Hon'ble Presiding Officer/Registrar on 13th May, 2024.

Whereas this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under Section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.21,40,959.00** (application along with copies of documents etc. will be served on our appearance).

In accordance with sub section 4 of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/Registrar on **13th May, 2024** at 10:30A.M. failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of this Tribunal on this date: 15th April, 2024.

Signature of the officer
Authorized to issue Summons



వ్యవసాయం దండగంటూ మాజీ సీఎం చంద్రబాబు సాగును నిర్వీర్యం చేస్తే.. విత్తు నుంచి విక్రయం దాకా అడుగడుగునా అన్నదాతకు వెన్నుదన్నుగా నిలిచి వ్యవసాయాన్ని పండగ చేశారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. పెట్టుబడుల కోసం అప్పులు చేయాల్సిన పనిలేకుండా వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా ఏటా రూ.13,500 సాయం అందిస్తున్నారు. వచ్చే సీజన్ నుంచి అదనంగా మరో రూ.2,500 జోడించి ఈ సాయాన్ని రూ.16,000 చొప్పున అందించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చడం పట్ల అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతుకు కొండంత భరోసా

- రూ.16 వేలకు రైతు భరోసా పెంపు
- ఐదేళ్లలో రైతులకు చేకూరే లబ్ధి రూ.944 కోట్లు
- మేనిఫెస్టోలో ప్రకటించిన సీఎం వైఎస్ జగన్
- సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు
- ప్రభుత్వంపై రూ.146.5 కోట్ల అదనపు భారం

గత ఐదేళ్లలో అందించిన రైతు భరోసా సాయం

సంవత్సరం	రైతులు	ప్రభుత్వ సాయం రూ. కోట్లలో
2019-20	1,09,302	147.56
2020-21	1,24,664	168.3
2021-22	1,17,791	159.02
2022-23	1,13,597	153.36
2023-24	1,24,645	168.17



అన్నదాతలను అక్కున చేర్చుకునేలా..

రైతులకు రూ.944 కోట్ల మేర లబ్ధి..

సాక్షి, భీమవరం: గతంలో సీజన్ ప్రారంభంలో పెట్టుబడుల కోసం రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చేది. దీంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల మేనిఫెస్టోలో వైఎస్సార్ రైతు భరోసా ద్వారా ఏడాదికి రూ.10 వేలు చొప్పున ఐదేళ్లలో రూ.50,000 ఇస్తామని అప్పుడు హామీ ఇచ్చారు. ఆయన అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పిన దానికంటే మిన్నగా ఏటా రూ.13,500 చొప్పున ఐదేళ్లలో ఒక్కో రైతుకు రూ.67,500 చొప్పున సాయం అందించారు. దీంతో జిల్లాలోని సగటున 1,17,999 మంది రైతులకు సీఎం జగన్ పాలనలో రూ.796.49 కోట్లు లబ్ధి చేకూరింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత ఐదేళ్లలో అన్నదాతలను అక్కున చేర్చుకునేలా పాలన సాగించారు. వారికి అన్ని విధాల అండగా నిలిచి భరోసా అందించారు. రైతులకు కోట్లాది రూపాయల పంట రుణాలు, వడ్డీ రాయితీ పంపిణీ చేశారు. 1,14,011 మంది రైతులకు రూ.217.64 కోట్లు ఉచిత పంటల బీమా అందించగా, 1,40,015 మంది రైతులకు రూ.103.47 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందించారు. యాంత్రీకరణలో భాగంగా 248 కస్టమ్ హైరింగ్ సెంటర్ల (సీహెచ్‌సీ) ద్వారా 40 శాతం సబ్సిడీపై రైతులకు రూ.20.7 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 253 పంచాయతీల పరిధిలో రూ.65 కోట్ల వ్యయంతో 298 రైతు భరోసా కేంద్ర భవన నిర్మాణాలు చేపట్టి ఇప్పటికే 215 భవనాలను వినియోగంలోకి తెచ్చారు. రానున్న సీజన్ నుంచి రైతు భరోసా సాయం రూ.16 వేలకు పెంచుతున్నట్టు ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. దీంతో రానున్న ఐదేళ్లలో ఒక్కో రైతుకు రూ.80 వేల వరకు సాయం అందనుంది. ఈ మేరకు జిల్లాలోని రైతులకు రూ.944 కోట్ల లబ్ధి చేకూరనుంది. ఏడాదికి ఒక్కో రైతుకు పెరిగిన రూ.2500 సాయంతో ఐదేళ్లలో ప్రభుత్వంపై రూ.146.5 కోట్ల అదనపు భారం పడనుంది.

అండగా నిలిచారు



సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి రాగానే రైతులకు అండగా నిలిచారు. రైతుభరోసా కేంద్రాల ఏర్పాటు అభినందనీయం. గతంలో ఏ ప్రభుత్వం ఇలా రైతులను ఆదుకోలేదు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అందిస్తున్న పథకాలు హర్షణీయం.

– సత్తి సత్యనారాయణ రెడ్డి, చిన్నావారిపాలెం

రూ.16 వేలకు పెంపు బాగుంది



రైతుకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా సాయాన్ని రూ.16 వేలకు పెంచడం బాగుంది. విత్తనాలు కొనుగోలు చేయడం, నారుమడి సిద్ధం చేసుకోవడం చేపట్టేందుకు రైతు భరోసా సొమ్ములు ఉపయోగపడుతున్నాయి.

– పోతుల వెంకటేశ్వరరావు, పనలదీవి

ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాం



రైతు భరోసా పథకం సన్న, చిన్న కారు రైతులకు ఎంతో ఆసరాగా ఉంది. సీఎం జగన్ తెచ్చిన ఈ పథకం ద్వారా రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. మేనిఫెస్టోలో రైతు భరోసా కింద రైతులకు రూ.16,000 అందజేస్తామనడం మరింత ఊరట ఇస్తుంది.

– బోదనబోయిన రామాంజనేయులు, మండపాడు

వ్యవసాయానికి పెద్ద పీట



సీఎం జగన్ వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారు రైతు భరోసాను రూ.16 వేలకు పెంచారు. సీఎం జగన్ మాటకు కట్టుబడి ఉంటారు. రైతులకు మేలే చేసేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే.

– పిప్పల లక్ష్మణ్, వదలి

జగన్ రైతుల పక్షపాతి



సీఎం వైఎస్ జగన్ రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా.. విత్తనం దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు వరకు ప్రభుత్వం రైతు వెన్నంటే ఉండి పనిచేసే విధంగా చక్కటి వ్యవస్థను ఏర్పాటు చేశారు. జగన్‌కు రైతులు రుణపడి ఉంటారు.

– బైనపాలెం పండు, ఎల్‌బీ చర్ల

అప్పుల భారం లేదు



పెట్టుబడి సాయం కింద సీఎం వైఎస్ జగన్ ప్రతి రైతుకి ఏడాదికి రూ.13,500 సాయం అందిస్తుండటంతో రైతులకు అప్పులభారం లేదు. గతంలోని ప్రభుత్వాలు ముందస్తు సాగు చేయమని చెప్పడమే తప్ప ఏనాడు రైతులను ఆదుకునేందుకు ముందుకు వచ్చింది లేదు.

– ముప్పిడి కుమార్, గుంపర్రు

పెంపు హర్షణీయం



ఐదేళ్లుగా నాకు ఏటా రూ.13,500 చొప్పున వైఎస్సార్ రైతు భరోసా సాయం అందుతోంది. వ్యవసాయ పెట్టుబడుల కోసం ఎంతో ఉపయోగపడుతుంది. వచ్చే సీజన్ నుంచి రూ. 16000 చేయనున్నట్టు సీఎం జగన్ ప్రకటించడం హర్షణీయం.

– చంద్రు వెంకట సత్యనారాయణ, రైతు, వేల్పూరు, తణుకు మండలం

కొనసాగింపు.. మంచి నిర్ణయం



రైతు భరోసా పథకాన్ని కొనసాగిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం చాలా మంచి నిర్ణయం. ఇప్పటివరకు ఏటా రూ.13,500 చొప్పున అందేవి. రానున్న ఐదేళ్ల పాటు ఏటా రూ.16 వేలు జమ చేస్తామని ప్రకటించడం అభినందనీయం.

– నలుమూరి గోవిందరావు, రైతు, అత్తిలి

జగన్ పాలనే రైతులకు భరోసా



వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రైతులకు భరోసా ఇస్తుంది. ఇటీవల మేనిఫెస్టోలో రైతులకు భరోసానిస్తు జగన్ చేసిన ప్రకటనలు రైతులకు మరింత ఆనందాన్నిస్తున్నాయి. ఏడాదికి రూ.16,000 చొప్పున ఐదేళ్లలో రూ.80 వేలు ఇస్తానని ప్రకటించడం ఆనందదాయకం.

– చిత్తలూరి రామకృష్ణ, బొండాడ

తీరంలో పర్యాటక శోభ

- పేరుపాలెం బీచ్ అభివృద్ధిపై సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ
- జాతీయ స్థాయిలో అభివృద్ధి దిశగా అడుగులు
- బ్లూఫాగ్ గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ



పేరుపాలెం బీచ్‌లో ఏర్పాటుచేసిన వైఎస్సార్ కాంస్య విగ్రహం

నరసాపురం: ఉమ్మడి పశ్చిమలో 19 కిలోమీటర్లు తీరప్రాంతం ఉన్న ఏకైక ప్రాంతం నరసాపురం. ఇక మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఏటా లక్షల్లో వచ్చే సందర్శకులతో రాష్ట్ర స్థాయిలో ఈ బీచ్ ఇప్పటికే ప్రత్యేకను చాటుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ కృషితో బీచ్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేందుకు చేసిన ప్రయత్నం ఫలిచడంతో గోదావరి జిల్లాల్లోనే ముఖ్య పర్యాటక కేంద్రంగా పేరుపాలెం బీచ్ గడిచిన ఐదేళ్లలో పేరుగడించింది.

వైఎస్సార్ హయాంలో బీచ్ అభివృద్ధికి బీజం

ఇప్పుడు సందర్శకులను ఇంతలా ఆకర్షిస్తున్న పేరుపాలెం బీచ్‌కు 2006 వరకూ పెద్దగా గుర్తింపులేదు. బీచ్‌కు అనుసంధానంగా సరైన రహదారులు కూడా లేవు. నియోజకవర్గానికి 35 ఏళ్లపాటు ప్రాతినిధ్యం వహించిన టీడీపీ నాయకులు బీచ్ అభివృద్ధిపై దృష్టిపెట్టిన దాఖలాలు లేవు. 2006లో బీచ్ ప్రాంతానికి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి మొదటిసారిగా మెట్టిరేవు, మోళ్లపర్రు మీదుగా 3.50 కిలోమీటర్ల మేర బీచ్‌రోడ్డుకు రూ.2.86 కోట్లు మంజూరు చేయడం, వెంటనే రోడ్డు నిర్మాణం చేయడంతో రోడ్డు సౌకర్యం మెరుగయ్యింది. అప్పటి నుంచి బీచ్‌కు సందర్శకుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ప్రతి ఏటా ఒక్క కార్తీక మాసంలోనే పేరుపాలెం బీచ్‌ను 3 లక్షల మంది వరకూ సందర్శిస్తారు. ఇక వారాంతరాలు, సెలవు దినాలు, పండుగల సమయంలో ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు సందర్శిస్తారు.

ఫెస్టివల్ నిర్వహణతో బీచ్‌కు మహర్దశ

2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పీఠం ఎక్కిన తొలినాళ్లలోనే బీచ్ అభివృద్ధిపై దృష్టి పెట్టడం విశేషం. 2020 ఫిబ్రవరిలో రాష్ట్ర ప్రభుత్వం పేరుపాలెంలో బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించింది. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు చెందిన పర్యాటకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరవ్వడంతో బీచ్ ప్రత్యేకత మరింత పెరిగింది. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్టణం, అటు తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ బీచ్‌లతో పాటుగా పేరుపాలెం బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో 2020 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం నియమించిన బ్లూఫాగ్ బృందం తీరంలో పర్యటించింది. పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు బీచ్‌లు అనుకూలంగా ఉన్నాయని బృందం సభ్యులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. విశాఖ ఏ గ్రేడ్‌గాను, కాకినాడ, పేరుపాలెం బీచ్‌లు బీ గ్రేడ్‌గాను బ్లూఫాగ్ గుర్తింపునకు ఎంపికయ్యాయి. బ్లూఫాగ్ గుర్తింపు లభించిన నేపథ్యంలో బీచ్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఏడాదికి రూ.కోటి నుంచి రూ.3 కోట్ల వరకూ నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరుకానున్నాయి.

పలు రహదారుల నిర్మాణం..

కేవలం బ్లూఫాగ్ గుర్తింపు ప్రయత్నం, బీచ్ ఫెస్టివల్ నిర్వహణతోనే రాష్ట్ర ప్రభుత్వం సరిపెట్టలేదు. అటు జిల్లా కేంద్రం భీమవరం, ఇటు డివిజన్ కేంద్రం నరసాపురం ప్రాంతాల నుంచి బీచ్ రోడ్డు అనుసంధానంగా పలు రహదారుల నిర్మాణాలకు రూ.75 కోట్లు 2023 ఏప్రిల్‌లో ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో రోడ్ల నిర్మాణాలు చురుగ్గా సాగాయి. అలాగే బీచ్‌లో రాష్ట్ర టూరిజంశాఖ అందాల రిసార్ట్స్ నిర్మించింది. వీఐపీ గెస్ట్‌హోస్ నిర్మాణం చేశారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో రాబోయే 5 ఏళ్లలో రూ.40 కోట్లతో ఫైవ్‌స్టార్ హోటల్స్, రిసార్ట్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. పేరుపాలెం బీచ్ నుంచి కేపీపాలెం బీచ్ వరకు ఉన్న 3.5 కిలోమీటర్ల రహదారిని రూ.3 కోట్లతో డబుల్ రోడ్‌గా నిర్మించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో మొదలైన బీచ్ అభివృద్ధిని జగన్‌మోహన్‌రెడ్డి ఇంకా ముందుకు తీసుకెళ్లడం విశేషం. కేపీపాలెం బీచ్‌లో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 20 అడుగుల కాంస్యం విగ్రహం ఏర్పాటుతో పాటు ఆయన జీవిత విశేషాలను తెలియజేసేలా మ్యూజియం ఏర్పాటు చేశారు.

ముఖ్య పర్యాటక కేంద్రంగా మారింది



పేరుపాలెం బీచ్ గోదావరి జిల్లాలోనే ముఖ్య పర్యాటక కేంద్రంగా మారింది. బ్లూఫాగ్ గుర్తింపుతో దేశంలోని ముంబాయి, చెన్నై లాంటి ప్రముఖ బీచ్‌ల జాబితాలో పేరుపాలెం చేరినట్టయ్యింది. బీచ్‌కు అనుసంధానంగా రోడ్డును నిర్మించడానికి మొదటిసారిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నిధులు ఇచ్చారు. మళ్లీ ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీచ్ అభివృద్ధికి సహకరించారు. ఇప్పుడు పేరుపాలెం బీచ్ గోదావరి జిల్లాలోనే ఓ బ్రాండ్..

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్ విప్



పేరుపాలెం బీచ్‌లో ఇప్పటికే టూరిజం శాఖ ఆధ్వర్యంలో అందంగా నిర్మించిన రిసార్ట్స్

బీచ్ అభివృద్ధికి జగన్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు

- 2020 ఫిబ్రవరిలో ఫెస్టివల్ నిర్వహించడం ద్వారా బీచ్‌కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం.
- రూ.కోటి వ్యయంతో వైఎస్సార్ స్మృతి వనం, మ్యూజియం ఏర్పాటు
- రానున్న ఐదేళ్లలో ప్రైవేట్ భాగస్వామ్యంతో బీచ్‌లో రూ.40 కోట్ల వ్యయంతో రిసార్ట్స్, హోటల్స్ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం
- బీచ్‌కు అనుసంధానంగా రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణం
- ముత్యాలపల్లి, మోడి వయా పేరుపాలెం బీచ్ రోడ్డు నిర్మాణానికి రూ.28 కోట్లు కేటాయింపు
- మెట్రేవు, అల్లంవారి మెరక మీదుగా పేరుపాలెం బీచ్ రోడ్డుకు రూ.8 కోట్లు కేటాయింపు
- బియ్యపుతిప్ప, వేములదీవి, చినమైనవానిలంక, పెదమైనవానిలంక గ్రామాల నుంచి పేరుపాలెం బీచ్‌ను కలుపుతూ రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణం

చిరుద్యోగులకూ సంక్షేమ బాసట

- ఇకపై అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకూ నవరత్నాల లబ్ధి
- మేనిఫెస్టోలో జగన్ ప్రకటించడంపై సర్వత్రా హర్షం
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5,034 మందికి లబ్ధి



ఏలూరు (మెట్రో): చాలీచాలని జీతాలతో ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తున్న చిరుద్యోగులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం బాసటగా నిలవనుంది. ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పట్టించుకోలేదు. వారికి ఆదాయం బాగానే వస్తుందన్న రీతిలో ప్రభుత్వం నుంచి అందే ఏ ఒక్క ప్రయోజనం చేకూర్చలేదు. దీనికి భిన్నంగా వైఎస్సార్ సీపీ వారికి కూడా సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోనుంది. ప్రజలందరికీ లబ్ధి చేకూర్చే పథకాలను ప్రభుత్వ జీతం అందుకునే చిరుద్యోగులకు సైతం అందే విధంగా చర్యలు తీసుకోబోతోంది. ఈమేరకు వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోలో ప్రకటించింది. నవరత్నాలైన విద్య, వైద్యం, వ్యవసాయం, ఉన్నత విద్య, పేదలందరికీ ఇళ్లు, మహిళా సాధికారత, సామాజిక భద్రత, అభివృద్ధి, నాడు-నేడు ఇలా నవరత్నాలను జగన్ ప్రభుత్వం అమలు చేస్తోంది. వీటిలో అర్హత కలిగి, లబ్ధి చేకూర్చే అన్ని పథకాలను ఆప్కాస్ ద్వారా జీతాలు పొందే చిరుద్యోగులకు అందించాలని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా రేషన్ కార్డుకు, సొంత ఇంటి కల సాకారానికి, ఆరోగ్య శ్రీ వంటి వైద్యసేవలకు, చిరుద్యోగుల పిల్లల ఉన్నత చదువులకు ఇలా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రానున్న రోజుల్లో చిరుద్యోగులకు సైతం అందనున్నాయి.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల హర్షం

ఆప్కాస్ ద్వారా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఏలూరు జిల్లా వ్యాప్తంగా 3060 ఉంటే, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5034 మంది ఉన్నారు. వీరికి ఒక్కొక్క ఉద్యోగికి సుమారు రూ.22 వేల జీతాన్ని ప్రభుత్వం అందిస్తోంది. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క ఉద్యోగి కుటుంబాలకు నవరత్నాల ద్వారా లబ్ధి చేకూర్చే విధంగా జగనన్న సర్కారు చర్యలు తీసుకోబోతోంది. ఆప్కాస్ ఉద్యోగులకు నవరత్నాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకు వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో రూపొందించడం పట్ల జిల్లాలోని అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. గతంలో కేవలం తాము జీతాలు తక్కువ తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగిగా ముద్ర పడటంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవీ తమ దరికి చేరేవి కావని, ఇకపై నవరత్నాలు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అందించేందుకు చర్యలు తీసుకునేలా మేనిఫెస్టో రూపొందించడం ఆనందంగా ఉందని వారు అంటున్నారు. దీని ద్వారా తమతో పాటుగా తమ కుటుంబాలకు సైతం లబ్ధి చేకూరుతుందని చెబుతున్నారు.

ప్రచార పర్వం

వైఎస్సార్ సీపీ నేతలు ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమ పాలనకు మరోసారి పట్టం కట్టాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. జగన్ అంటే విశ్వసనీయతకు అర్థం అని.. మోసాలకు, అబద్ధాలకు మారుపేరైన చంద్రబాబు మాయమాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. కూటమి హామీలన్నీ బూటకమని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని నేతలు కోరుతున్నారు.



తాడేపల్లిగూడెం రూరల్: పెదతాడేపల్లి జగన్మోహనపురంలో వీవీ ప్యాడ్‌పై ఉన్న గుర్తులను వివరిస్తున్న కొట్టు సత్యనారాయణ



ఉండి: కోలమూరులో పీవీఎల్ నరసింహరాజుకు హారతులు పడుతున్న మహిళలు



అత్తిలి: మంచిలి ప్రచారంలో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల



పెనుగొండ: అయోధ్యలంకలో దివ్యాంగుడితో మాట్లాడుతున్న శ్రీరంగనాథరాజు